'సంక్షేమ' ఫలం

దశాబ్దాలుగా పేదలు.. పేదలుగానే మిగిలిపోయారు. గతంలో టీడీపీ ప్రభుత్వం పొదుపు మహిళలు, రైతు రుణాల మాఫీ చేస్తానని హామీలు ఇచ్చి చివరకు వారిని అప్పుల ఊబిలో కూర్చేసింది. పేదల ఆరోగ్య సంజీవని ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేయడంతో వైద్యం కోసం అప్పులు పాలయ్యారు. పిల్లల చదువులకు అండగా ఉండే ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి సైతం నిధులు కేటాయించకపోవడంతో తల్లిదండ్రులు అప్పులు తెచ్చి చదివించుకునే పరిస్థితి ఏర్పడింది. కళాశాలలకు సైతం వేల కోట్ల రూపాయల బకాయిలు పెండింగ్ పెట్టింది. పేదోడికి సెంటు స్థలం ఇచ్చిన, ఇళ్లు కట్టించిన పాపాన పోలేదు. అన్ని విధాలుగా పేదలు అప్పుల పాలయ్యారు. ఇది గత ప్రభుత్వ పాలన.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నవరత్నాల సంక్షేమ పథకాలతో పేదలను ధనికులను చేసింది. పేదరికం స్థాయి నుంచి దిగువ మధ్య తరగతి స్థాయికి ఎదిగారు. ప్రతి కుటుంబానికి అమ్మఒడి, వైఎస్సార్ చేయూత, డ్వాక్రా మహిళలకు వైఎస్సార్ సున్నా వడ్డీ, వైఎస్సార్ రైతు భరోసా, రైతులకు సున్నా వడ్డీ, వైఎస్సార్ ఈబీసీ నేస్తం, వైఎస్సార్ పింఛన్ కానుక, వైఎస్సార్ ఆసరా, జగనన్న చేదోడు, జగనన్న తోడు, వైఎస్సార్ నేతన్న నేస్తం, సొంత ఇల్లు, విద్యాదీవెన, వసతి దీవెన, వైఎస్సార్ వాహన మిత్ర తదితర పథకాలకు సంబంధించి ఆత్మకూరు పట్టణంలోని 10,051 కుటుంబాలకు నాలుగేళ్లలో దాదాపు రూ.61.22 కోట్ల మేర లబ్ధి చేకూరింది. ఇదీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో పేద ప్రజలకు జరిగిన మేలు.

- ఆత్మకూరు మున్సిపాలిటీలో 8 సచివాలయాల పరిధిలో 10,051 మందికి లబ్ధి
- పేదల కుటుంబాలకు చేకూరిన లబ్ధి రూ.61.22 కోట్లు

ఆత్మకూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల పథకాల ద్వారా సంక్షేమానికి పెద్ద పీట వేశారు. దేశంలోనే ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని విధంగా ముందుగానే క్యాలెండర్ ప్రకటించి వరుసగా నాలుగేళ్లలో ఐదో విడత కొన్ని, నాలుగు విడతలు పథకాలను అమలు చేసి చరిత్ర సృష్టించారు. అర్హతే ప్రామాణికంగా లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు చేకూరుతున్నాయి. గతంలో టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల హవా కొనసాగుతూ వారు చెప్పిన వారికే ప్రభుత్వ సంక్షేమాలు అందించిన విషయం తెలిసిందే. దానికి భిన్నంగా వలంటీర్లు, సచివాలయ వ్యవస్థతో ఎలాంటి రాజకీయ ప్రమేయం లేకుండా ప్రభుత్వం నిర్దేశించిన అర్హతలను ప్రామాణికంగా తీసుకుని లబ్ధిదారులను గుర్తించి సంక్షేమ ఫలాలను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందిస్తోంది.


వీఆర్‌ఓ సచివాలయం, ఆత్మకూరు

ఒక్కో కుటుంబానికి రూ.లక్షల్లో లబ్ధి

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలతో ఒక్కో కుటుంబానికి లక్షలాది రూపాయల లబ్ధి చేకూరింది. విద్య, వైద్యం, వ్యవసాయానికి పెద్ద పీట వేయడంతో పిల్లల చదువులకు, పేదల వైద్యానికి, వ్యసాయానికి ఖర్చులు చేయాల్సిన అవసరం లేకుండాపోయింది. దీంతో పాటు ఆయా కుటుంబాలకు సంక్షేమ పథకాలు వర్తింప చేయడంతో ఆర్థికంగా నిలదొక్కుకున్నాయి. పేదరిక స్థాయి నుంచి దిగువ మధ్యతరగతి స్థాయికి ఎదగడంతో పాటు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ఆయా కుటుంబాలు జీవనోపాదులు మెరుగుపడ్డాయి. ఓ అన్నగా, ఓ తమ్ముడిగా, ఓ బిడ్డగా ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఒకే ఇంట్లోనే అర్హతలు ఉంటే సంక్షేమ ఫలాలు అందుతుండడంతో తక్కువలో తక్కువగా రూ.పది లక్షలకుపైె నుంచి అంతకు మించి లబ్ధి చేకూరిన కుటుంబాలు ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. ఆత్మకూరులో ఏసీఎస్‌ఆర్ లనీలో ఓ కుటుంబానికి వివిధ పథకాల ద్వారా ఆ ఇంట్లోని కుటుంబ సభ్యులకు కలిపి నాలుగేళ్ల వ్యవధిలో రూ.18.63 లక్షల లబ్ధి లభించింది. ఇటీవల ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నిర్వహిస్తుండగా స్వయంగా ఆ కుటుంబీకులే ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చి సంతోషం వ్యక్తం చేశారు. ఈ ఒక్క కుటుంబమే కాదు.. గడప గడపలో ప్రతి కుటుంబం తమ చేకూరిన లబ్ధిని ఎమ్మెల్యే కంటే ముందుగానే చెబుతూ సంతృప్తి వ్యక్తం చేశారు. పింఛన్లు సైతం ఏడాదికేడాది పెంచుతూ రూ.2 వేల నుంచి నాలుగేళ్లలో ఏడాదికి రూ. 250 పెంచుకుంటూ రూ.2,750 చొప్పున ఆయా లబ్ధిదారులకు ప్రతి నెలా ఒకటో తేదీ తెల్లవారుజామునే వలంటీర్ల ద్వారా ఇంటికే చేరుతుండడంతో లబ్ధిదారుల ఆనందానికి అవధుల్లేవు. సచివాలయాల వారీగా లబ్ధిదారులు మూడున్నరేళ్ల వ్యవధిలో పొందిన సంక్షేమ పథకాల లబ్ధి ఇలా ఉంది. దీంతో ప్రజలు అందరు ప్రభుత్వంపై తమ సంతృప్తి వ్యక్తం చేస్తూ జగన్‌మోహన్ రెడ్డి ఆజన్మాంతం రుణపడి ఉంటామని, ముఖ్యంగా వృద్ధులు, యువత పేర్కొనడం గమనార్హం.

సచివాలయం	లబ్ధిదారులు	లబ్ధి పొందిన నగదు (రూ.కోట్లలో)
వెంకట్రావుపల్లి	905	రూ.2,82,51,665
నెల్లూరుపాళెం	1,215	రూ.5,19,13,602
మున్సిపల్	1,324	రూ.6,23,86,510
బస్టాండ్	1,419	రూ.13,36,36,314
వీఆర్‌ఓ	1,012	రూ.4,44,25,473
మెప్మా	1,457	రూ.5,61,16,300
ఏసీఎస్‌ఆర్‌కాలనీ	1,562	రూ.10,26,57,691
ఆర్డీఓ సచివాలయం	1,157	రూ.13,28,45,206
మొత్తం చేకూరిన లబ్ధి		రూ.61,22,32,761



ఈ చిత్రంలో కనిపిస్తున్న దారా కమలమ్మ, పెంచలయ్య దంపతులు. చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడు ఉన్నారు. పెంచలయ్య డప్పు కళాకారుడు. కమలమ్మ వ్యవసాయ కూలి పనులు చేస్తూ ఇటీవల ఓ పాఠశాలలో 'జగనన్న గోరుముద్ద' వంట పనికి వెళ్తుంది. వీరికి ఈ నాలుగేళ్లలో పలు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా రూ.18.63 లక్షల లబ్ధి చేకూరింది. ఈ నాలుగేళ్లలో వారి జీవనం కొంత మెరుగైంది. సమీపంలోనే కొంత ఖాళీ స్థలం ఉండడంతో గృహ నిర్మాణ శాఖ ద్వారా ఇంటి నిర్మాణానికి అనుమతులు లభించి మరో ఇల్లు నిర్మించుకుంటున్నారు. డప్పు కళాకారుడి పింఛన్ వస్తుండడంతో పెంచలయ్య ఆర్థిక ఇబ్బందులు తీరాయి. పింఛన్ నగదు మందులకు ఉపయోగపడుతుందని సంతృప్తి వ్యక్తం చేశాడు. తమ కుమార్తెల పిల్లలకు సైతం అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన పథకాలు అందుతున్నాయని ఆ దంపతులు చెబుతున్నారు.

ఆర్థిక పరిస్థితి మెరుగైంది



జగనన్న ప్రభుత్వం వచ్చాక నాలుగేళ్లలో మాకు ఎలాంటి రికమండేషన్లు లేకుండానే ప్రతి సంక్షేమ పథకం వచ్చింది. అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, రైతు భరోసా సైతం నా కుటుంబానికి లభించాయి. మా కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగైంది. గతంలో మాదిరిగా అధిక వడ్డీలకు అప్పులు తెచ్చుకోవాల్సిన అవసరం లేకుండా పోయింది.

– కత్తి అచ్చెమ్మ, ఏసీఎస్‌ఆర్‌కాలనీ ఆత్మకూరు

క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీలో టీడీపీ నేతల చేరిక


పార్టీలో చేరిన నాయకులతో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: పట్టణంలోని 38వ వార్డుకు చెందిన పల్లెపు ప్రభాకర్, పల్లెపు జయశ్రీ, పల్లెపు శివకృష్ణ, మల్లి కోటేశ్వరి టీడీపీని వీడి కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. స్థానిక నివాసంలో వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రెండు కార్లు ఢీ-నలుగురికి తీవ్ర గాయాలు

ఆత్మకూరు: ఎదురెదురుగా వస్తున్న కార్లలో ఓ కారు టైరు పంక్చర్ కావడంతో ఎదురుగా వస్తున్న కారును ఢీకొన్న ఘటన బైపాస్ రోడ్డు సమీపంలో నెల్లూరు-ముంబయి జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి జరిగింది. ఈ ఘటనలో నలుగురు తీవ్ర గాయాలపాలయ్యారు. ఎస్సై ముత్యాలరావు వివరాల మేరకు నెల్లూరు వేదాయపాళెంకు చెందిన గిరిధర్‌రెడ్డి, కేశవులు ఆత్మకూరులో సొంత పనులు చూసుకుని తిరిగి నెల్లూరుకు వెళ్తున్నారు. నెల్లూరు నుంచి సీతా రామపురానికి ఇన్నోవా కారులో బంధువులతో కలిసి వస్తున్న ప్రశాంత్, శ్రావణి దంపతుల కారు టైరు పంక్చర్ కావడంతో ఎదురు కారును వేగంగా ఢీకొంది. అతి కష్టం మీద జేసీబీ సాయంతో వాహనాలను వేరు చేశారు. గిరిధర్‌రెడ్డి, కేశవ, ప్రశాంత్, శ్రావణి దంపతులకు గాయాలు కావడంతో తొలుత ఆత్మకూరులోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించి నెల్లూరుకు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గుండెపోటుతో ఉపాధ్యాయుడి మృతి


సుబ్బారావు (ఫైల్)

వరికుంటపాడు: మండలంలోని తిమ్మారెడ్డిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల్లో తెలుగు ఉపాధ్యా యుడిగా పనిచేస్తున్న వల్లపుశెట్టి సుబ్బారావు (47) ఆదివారం ఉదయం గుండెపోటు ప్రకాశం జిల్లా పామూరులో తన నివాసంలో మృతి చెందారు. ఆయనకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతదేహాన్ని కుటుంబ సభ్యులు స్వగ్రామం వరికుంటపాడు మండలంలోని తోటలచెరువుపల్లికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న సహచర ఉపాధ్యాయులు, మిత్రు లు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు


ప్రతిభా పురస్కారం అందుకుంటున్న విద్యార్థిని, తల్లిదండ్రులు

ఉదయగిరి: పట్టణంలోని మంగలిగిరి కాలనీకి చెందిన కంభంపాటి రోహిత్ (538), కంభంపాటి జయశ్రీ (962) 2022-23 విద్యాసంవత్సంలో జరిగిన పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ మేరకు జిల్లా నాయీబ్రాహ్మణ ఎంప్లాయిస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం నెల్లూరులో జరిగిన ప్రతిభా పురస్కారాల పంపిణీ కార్యక్రమంలో వారికి ప్రశంస పత్రంతో పాటు రూ.2వేల వంతున నగదు ప్రోత్సాహకాన్ని అందించి అభినందించారు.

పేకాట స్థావరంపై దాడి

ఆత్మకూరు (సోమశిల): సోమశిల హిల్‌కాలనీ చేప పిల్లల ఉత్పత్తి కేంద్రం సమీపంలోని కంపచెట్లలో పేకాట ఆడుతున్న వారిపై ఆదివారం తన సిబ్బందితో కలిసి ఎస్సై భోజ్యానాయక్ దాడి చేశారు. ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని రూ.3 వేల నగదును, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

చివరి ఆయకట్టు వరకు సాగునీరు

- సోమశిల ఎస్‌ఈ రమణారెడ్డి


రైతులతో మాట్లాడుతున్న, ఎస్‌ఈ రమణారెడ్డి

సంగం: కావలి కాలువ కింద చివరి ఆయకట్టు వరకు సాగునీరందిస్తామని సోమశిల ఎస్‌ఈ రమణారెడ్డి తెలిపారు. ఆదివారం ఎస్‌ఈ సంగంలో కావలి కాలువ రెగ్యులేటర్ వద్ద నీటిమట్టాన్ని పరిశీలించారు. కావలి కాలువ అధికారిక ఆయకట్టు రైతులకు నీటి తరలింపు సక్రమంగా జరుగుతున్నాయా లేదా అని అధికారులతో చర్చించారు. ఎస్‌ఈ కావలి కాలువ వద్దకు వస్తున్నారన్న సమాచారం తెలుసుకుని జలదంకి మండలం చినక్రాక, వేములపాడు, కోదండరామపురం గ్రామాలకు చెందిన రైతులు కావలి కాలువ వద్దకు చేరుకున్నారు. తమ పొలాలకు సక్రమంగా సాగునీరు అందకపోవడంతో ఎండిపోతున్నాయని ఎస్‌ఈకి విన్నవించారు. ఆయన వెంట డీఈ శ్రీనివాసరావు ఉన్నారు.

గడపగడపలో ఆదరణ అపూర్వం

- సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబంలో ఆనందం
- ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి
- అల్లూరు మండలంలో ముగిసిన గడపగడపకు మన ప్రభుత్వం


సంక్షేమ బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి

అల్లూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధి ప్రతి కుటుంబానికి చేరడంతో గడపగడపకు వెళ్లిన తమకు అపూర్వ ఆదరణ లభించిందని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. అర్హతే ప్రామాణికంగా కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించడంతో ప్రజలందరూ సంతోషంలో ఉన్నారన్నారు. ఆదివారం మండలంలోని ఇస్కపల్లిపాళెంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యేకు మత్స్యకార మహిళలు అడుగడుగునా మంగళహారతులు పడుతూ ఆహ్వానం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తయిందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతి నాయకుడు, కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే విజయోత్సవ ర్యాలీని అల్లూరు మండలంలో నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలో ప్రజలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్న సుపరిపాలనను చూసి ఓర్వలేక పచ్చచొక్కా నాయకులు, ఎల్లో మీడియా ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. గ్రామంలో సమస్యలను పరిష్కరించడానికే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. టీడీపీ నేలకు ముఖ్యమంత్రిని విమర్శించే అర్హత లేదన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో చేసిన అప్పులకు చేసిన అభివృద్ధికి పొంతన లేదన్నారు. జన్మభూమి కమిటీల పేరుతో దోచుకున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అవినీతికి తావులేకుండా ప్రతి సంక్షేమ పథకం నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమ అవుతున్నాయన్నారు. ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలిచి 2024లో మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నను గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శశిరేఖ, జెడ్పీటీసీ వేణమ్మ, సర్పంచ్ రంజిత్ కుమార్, వైస్ ఎంపీపీ కొండూరు వాసు, నాయకులు దండా కృష్ణారెడ్డి, నీలం సాయికుమార్, బీద రమేష్, సాధక్‌రెడ్డి, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, కొండూరు శ్రీను, పోలయ్య, వెంకటేశ్వర్లు, భక్తవత్సలరెడ్డి, కరుణాకర్, మేడా శ్రీనివాసులరెడ్డి, కామేశ్వరరావు, సుధ, శ్రీకాంత్, కాపులు తదితరులు పాల్గొన్నారు

పుంగనూరు దాడులు చంద్రబాబు కుట్రే

- ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: పుంగనూరులో పోలీసులపై జరిగిన దాడులు చంద్రబాబు కుట్రే అని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. కావలిలోని ఆయన నివాసంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. రాయలసీమ ప్రాంతానికి ద్రోహం చేసిన వ్యక్తి చంద్రబాబు అని, హింసను ప్రోత్సహించడమే అతని నైజం అని తెలిపారు. మూడు రోజుల క్రితం పుంగనూరులో జరిగిన విధ్వంసమే ఇందుకు నిదర్శనమన్నారు. పోలీస్ కానిస్టేబుల్ కొడుకు అని చెప్పుకునే పవన్ కల్యాణ్.. పుంగనూరు ఘర్షణలో పోలీసులను టీడీపీ రౌడీమూకలు దాడిచేసినా ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు. పోలీసులపై జరిగిన దాడి గురించి మాట్లాడకుండా చంద్రబాబుకు వత్తాసు పలకడం ఎంత వరకు సమంజసమన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండూ కళ్లుగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని, అయితే ప్రతిపక్షాలు, ఎల్లో మీడియా అసత్య ఆరోపణలు చేయడం తగదన్నారు. ఎవరెన్ని ఆరోపణలు చేసినా ప్రజల మద్దతు వైఎస్ జగన్‌కే ఉందన్నారు. పార్టీలకతీతంగా అన్నివర్గాలకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత ఆయనకే దక్కుతుందని వెల్లడించారు. రామాయటపట్నం పోర్టు, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ప్రారంభానికి సిద్ధమవుతున్నాయని చెప్పారు. ఈ రెండు ప్రారంభమైతే కావలి నియోజకవర్గం పూర్తిగా మారిపోతుందని స్పష్టం చేశారు.

పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

- ఎంపీపీ తూమాటి


చేజర్లలో వైఎస్సార్ జగనన్న కాలనీలో నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఎంపీపీ తదితరులు

ఆత్మకూరు (చేజర్ల): అర్హులైన పేదలను గుర్తించి వారి సొంత ఇంటి కల నెరవేర్చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాలు పథకాల్లో పొందుపరిచి పట్టణాలతో పాటు గ్రామాల్లో పేదలకు ఇళ్లకు నిర్మిస్తున్నారని చేజర్ల ఎంపీపీ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. చేజర్ల వైఎస్సార్ జగనన్న కాలనీల్లో మంజూరైన ఇళ్లను కాంట్రాక్టర్లకు అప్పగించి పనులు మొదలు పెట్టిన విషయం తెలిసిందే. జరుగుతున్న పనులను ఆయన ఆదివారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన మేరకు అందరికీ సొంత ఇల్లు అనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం విలువైన స్థలాలు కేటాయించి ఇళ్ల నిర్మాణానికి లక్షలాది రూపాయలు ఆర్థిక సాయం అందజేస్తుండడం మంచి పరిణామమన్నారు. ఇళ్లు నిర్మిస్తున్న కాంట్రాక్టర్లు ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా నాణ్యతా ప్రమాణాలు పాటించి నిర్మాణాలు పూర్తి చేయాలని కోరారు. పంచాయతీ తరఫున మౌలిక వసతుల కల్పనకు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి సహకారంతో కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉడతా పుల్లయ్య, పార్టీ నాయకులు వెంకట రత్నారెడ్డి, ఆనంద్ రెడ్డి, చిన్న రత్నయ్య పాల్గొన్నారు.

న్యాయవాది రమేష్‌కు అభినందనలు


చుక్కా రమేష్

ఆత్మకూరు(చేజర్ల): ఆదివారం జరిగిన ఆలిండియా లాయర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో చేజర్లకు చెందిన న్యాయవాది చుక్కా రమేష్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. నెల్లూరులో నివాసం ఉంటున్న రమేష్ స్వగ్రామం చేజర్ల. దీంతో రమేష్‌ను గ్రామానికి చెందిన పలువురు అభినందించారు.

వైఎస్సార్‌టీఎఫ్ నూతన కమిటీ


నూతన కమిటీ సభ్యులను అభినందిస్తున్న నాయకులు

కావలి: కావలిలోని వైఎస్సార్‌టీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో కొండాపురం మండలం నూతన కమిటీని జిల్లా అధ్యక్షుడు కే వాసు ప్రకటించారు. కొండాపురం వైఎస్సార్ టీఎఫ్ అధ్యక్షుడిగా జి. సురేష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వి.మాధవరెడ్డి, ఆర్థిక కార్యదర్శిగా జి.కాంతారావు, వైస్ ప్రెసిడెంట్‌గా ఎం. శ్రీనివాసులను నియమించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎం.సుదర్శనం, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్.మునీర్‌జాన్, జిల్లా కార్యదర్శులు ఎస్ మధుసూదన్, కె.రాజ్‌కుమార్, నరసింహమూర్తి, బి.వెంకటేశ్వర్లు, కావలి మండల ప్రధాన కార్యదర్శి ఎం.భాస్కర్‌నారాయణ, నజీమ్, సురేష్, ఖాదర్ బాషా, సాయిరెడ్డి, సునీల్, వెంకటేశ్వర్లు, హరిబాబు, కావలి డివిజన్ నాయకులు పాల్గొన్నారు.


బెంగళూరులో స్థిరపడిన పలువురు ఆత్మకూరు నియోజకవర్గానికి చెందిన వారితో మేకపాటి విక్రమ్‌రెడ్డి

సమష్టి కృషితో ఆత్మకూరును అభివృద్ధి చేద్దాం

- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి
- ఏడీఎఫ్ బెంగళూరు చాప్టర్ ప్రారంభం

ఆత్మకూరు: కన్న తల్లికి, సొంత ఊరు అభివృద్ధికి అవకాశం ఉన్నంతలో ప్రతి ఒక్కరూ సేవ చేసేందుకు ముందుకు రావాలని, అలాంటి సేవల కోసం ప్లాట్‌ఫాం ఉంటే మరింత సౌకర్యంగా ఉంటుందని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో ఆదివారం సాయంత్రం నోవాటెల్ హోటల్‌లో ఆత్మకూరు నియోజకవర్గానికి చెందిన బెంగళూరులో వివిధ హోదాల్లో స్థిరపడిన ఉద్యోగులు, వ్యాపారులు, ప్రముఖులతో ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం 'బెంగళూరు చాప్టర్'ను ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వెనుకబడిన ఆత్మకూరు నియోజకవర్గాన్ని గతంలో చాలా మంది విజ్ఞులు, గొప్ప వారు పాలన సాగించారన్నారు. వారు అప్పట్లో ప్రభుత్వ సహకారంతో అభివృద్ధి పనులు చేశారన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి చేయాల్సింది చాలా ఉందని, తాను ఇటీవల అన్ని మండలాల్లో పర్యటించినప్పుడు ఆ విషయం గుర్తించానన్నారు. రాజకీయాలకు అతీతంగా ఏడీఎఫ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రభుత్వ సాయంతో పనులు చేసుకునేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తూనే మరో వైపు ఏడీఎఫ్ ద్వారా అందరి భాగస్వామ్యంతో నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసుకునేందుకు తనవంతు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఏడీఎఫ్ ఏర్పాటు చేసి తొలిగా తమ కుటుంబం నుంచి రూ.10 కోట్ల నిధులు కేటాయించినట్లు అందులో భాగంగా ఆత్మకూరులో మున్సిపల్ బస్టాండ్ నిర్మించినట్లు ఎమ్మెల్యే వివరించారు. గడప గడపకు మన ప్రభుత్వంలో అన్ని గ్రామాల్లో పర్యటించినప్పుడు అనేక సమస్యలను గుర్తించి నివేదిక రూపొందించినట్లు వాటి పరిష్కారానికి ప్రభుత్వంతో పాటు ఏడీఎఫ్ కృషి చేసేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. డిజిటల్ క్లాస్ రూములు, విద్య, వైద్యం, వ్యవసాయం, ఇలా అన్ని రంగాల అభివృద్ధికి సమష్టిగా కృషి చేద్దామన్నారు. 4 నెలల క్రితం ఓ దాత ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో నిత్యాన్నదానం చేసేందుకు ముందుకు రావడం, అమలు చేస్తుండడం మంచి పరిణామమన్నారు. ఆత్మకూరుతో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరు ఏడీఎఫ్ ప్లాట్‌ఫాం ద్వారా అభివృద్ధికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. వెబ్‌సైట్ రూపొందించినట్లు, ప్రణాళికలు అందులో పొందుపరిచినట్లు తెలిపారు. త్వరలో హైదరాబాద్, చెన్నైల్లో ఏడీఎఫ్ చాప్టర్లను ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రముఖులు ఎమ్మెల్యే ప్రయత్నాన్ని కొనియాడారు. వారి వంతు సహాయ సహకారాలు అందించేందుకు తమ పేర్లు నమోదు చేశారు. జెడ్పీటీసీ రాపూరు వెంకట సుబ్బారెడ్డి, మాలకొండారెడ్డి, చిట్టమూరు జితేంద్రనాగ్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, ఆత్మకూరు నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

రైతులకు అండగా సహకార సంఘం


బట్టేపాడు సొసైటీ చైర్మన్ రవికుమార్ రెడ్డిను గజమాలతో సత్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

ఆత్మకూరురూరల్: బట్టేపాడు ప్రాథమిక సహకార సంఘంలో పరిధిలోని 14 గ్రామాల రైతులకు రుణాలు, ఎరువులు సకాలంలో అందించి అండగా నిలుస్తామని సొసైటీ చైర్మన్ బొమ్మిరెడ్డి రవికుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని బట్టేపాడు సొసైటీ కార్యాలయంలో నూతన చైర్మన్‌తో పాటు కమిటీ సభ్యులు బొమ్మిరెడ్డి గోపాల్ రెడ్డి, చల్లా వెంకట సుబ్బారెడ్డి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఆత్మకూరు ఎంపీపీ కేతా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని దివంగత గౌతమ్‌రెడ్డి ఆశయాలను నెరవేర్చేందుకు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి బాటలో నడవాలని కోరారు. ఆత్మకూరు మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ కేవీ శ్రావణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత తొలిసారి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బట్టేపాడులో నిర్వహించిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డికి తమ గ్రామం సమస్యలు తెలుసుకున్నారన్నారు. ఆత్మకూరు సిండికేట్ ఫార్మర్స్ సొసైటీ చైర్మన్ సానా వేణుగోపాల్ రెడ్డి, మాజీ చైర్మన్ నాగులపాటి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ రైతుల అవసరాలకు అనుగుణంగా బట్టేపాడు సొసైటీలో సేవలు మరింత మెరుగుపరచాలని కోరారు. సొసైటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బొమ్మిరెడ్డి రవికుమార్‌రెడ్డిని వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు శాలువాలు, గజమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో బట్టేపాడు సర్పంచ్ చెరుకూరు చిన్న చెంచయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ సర్దార్, విశ్రాంత సహకార ఉద్యోగి కొండయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు వై.పెంచలయ్య, మాధవరెడ్డి, పెమ్మసాని శ్రీనివాసులు నాయుడు, దిశించర్ల ప్రసాద్, జగన్నాథం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ రైతులకు విత్తనాల కిట్స్ పంపిణీ

ఆత్మకూరురూరల్: మండలంలోని కరటంపాడు, సాతానుపల్లి గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీ రైతులకు ప్రధాన మంత్రి అనుసూచిత అభ్యుదయ యువజన పథకం కింద ఆదివారం కూరగాయల విత్తనాల కిట్‌లు పంపిణీ చేశారు. స్థానిక సర్పంచ్ రేవతి, ప్రకృతి వ్యవసాయం మెంటర్ సుబ్బమ్మ, సుబ్బరాయుడు, ఎంసీఆర్‌పీ పద్మ, ఐసీఆర్‌పీలు తిరుపతయ్య, దొరసానమ్మ, సీఆర్‌పీ మాధురి, స్థానిక రైతులు పాల్గొన్నారు.